## క్లుప్తంగా

### ఏక మొత్తంలో మాఫీ చేయాలి



వర్ధన్నపేట : రైతులకు అందిస్తానన్న రుణమాఫీ ఏక మొత్తంలో మాఫీ చేయాలని బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా కార్యదర్శి పింగిళి సంపత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ కిసాన్ మోర్చా పిలుపు మేరకు శుక్రవారం మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు కర్ర సోమిరెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ రవిచంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం సంపత్‌రెడ్డి మాట్లాడుతూ ధరణిలోని లోటుపాట్లను సవరిస్తూ రైతుల వద్దకే అధికారులు ప్రత్యక్షంగా వెళ్లి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రధాని మోదీ రైతులకు అందిస్తున్న ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన రాష్ట్రంలో అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీరాముల సంపత్, మెరుగు రామ్‌రాజ్, బూత్ అధ్యక్షుడు అనిల్, పాల్గొన్నారు.

### ఆర్థిక చేయూత



ఖానాపురం: స్నేహితురాలి కుమార్తెకు పూర్వ విద్యార్థులు ఆర్థిక చేయూతనందించారు. ఖానాపురం హైస్కూల్‌లో 1996–97 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పుల్లూరి సుజాత వెంకన్న దంపతుల కుమార్తె వివాహం కొత్తూరులో శుక్రవారం జరిగింది. దీంతో పూర్వ విద్యార్థులంతా సేకరించుకున్న రూ.39వేల బహుమతిని కావ్యకిషోర్‌లకు అందించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వీరమనేని సాగర్‌రావు, అజహర్, అక్బర్, గంగ్రాతి సందీప, ఆరకట్ల తులసి, రజిత, శ్రీలత, మైనొద్దీన్, నర్సు, రమేష్, రాజు, పాపయ్య, రాజన్న, అశోక్, రవీందర్, పాల్గొన్నారు.

### గుడుంబా స్థావరాలపై దాడులు



చెన్నారావుపేట : స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ తండా, చర్ల తండాలో శుక్రవారం పోలీసులు, ఎక్సైజ్ అధికారులు గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. దాడుల్లో 800 లీటర్ల బెల్లంపానకంను ధ్వంసం చేసి ధరావత్ కిషన్, ధరావత్ వీరన్న, జరుపుల హతిరాంల నుంచి 50 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ రాజసమ్మయ్య, ఎస్సై తోట మహేందర్ తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై రాజు, సిబ్బంది సదానందం, లింగేశ్వర్, పాల్గొన్నారు.

### ఇద్దరిపై పిచ్చికుక్కల దాడి

కొత్తగూడ: మండల కేంద్రంలో శుక్రవారం పొలం పనులకు వెళ్లి తిరిగి వస్తున్న ఇర్ప ముత్తయ్య, కిరాణ సామాను తీసుకుని వెళ్తున్న సర్వర్‌పై పిచ్చికుక్కలు దాడి చేసి గాయపర్చాయి. మరో బాలుడిపై దాడికి యత్నిస్తున్న సమయంలో గ్రామస్తులు అడ్డుకున్నారు. పిచ్చి కుక్కల నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కార్యదర్శి సుమన్‌రెడ్డి సూచించారు.

### వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యం

గూడూరు: ఇంటి చుట్టు పక్క పరిసర ప్రాంతాలతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే ప్రతిఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని వైద్యురాలు రజిత అన్నారు. మండలంలోని మచ్చర్ల గ్రామంలో శుక్రవారం గూడూరు హోమియో శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత హోమియో వైద్యశిబిరాన్ని సర్పంచ్ పూనెం మణిచందన ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది అన్సర్, ఇందుమతి, పద్మ, మనోహర్, శైలజ, పాల్గొన్నారు.

### హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు

పరకాల : సీఎస్ఐ చర్చి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేసినట్లు పాస్టరేట్ చైర్మన్ వై.జాన్ తెలిపారు. నిధుల మంజూరీ పత్రాన్ని కౌన్సిలర్ మడికొండ సంపత్‌కుమార్ చేతుల మీదుగా శుక్రవారం ఆయన అందుకున్నారు. చర్చి అభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి, మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణకు, కమిషనర్ టి.శేషాంజన్‌స్వామికి కృతజ్ఞతలు తెలిపారు. చర్చి కార్యదర్శి బి.జాన్సన్, ఓ.ప్రేమ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

● సంగెం ఎంపీపీ కందకట్ల కళావతి

సంగెం: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీపీ కందకట్ల కళావతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదికలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్‌చేసి నిర్వహించారు. ఈ సందర్భంగా మార్గం స్వచ్ఛంద సంస్థ సేవా సొసైటీ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో రాణించిన 50 మంది మహిళలకు అవార్డులు అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వర్‌రావు, ఎంపీడీఓ కొమురయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గుండేటి బాబు, ఎంపీటీసీ మల్లయ్య, సంస్థ కార్యదర్శి బాబు, ఏపీఎం కిషన్, సీసీలు సురేష్, కుమారస్వామి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.



సంగెం : మాట్లాడుతున్న ఎంపీపీ కళావతి

**ఏనుగల్లులో క్యాన్సర్ హెల్త్‌క్యాంపులు**

వరంగల్ (పర్వతగిరి): త్వరలో ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్ మెగా హెల్త్‌క్యాంపులు నిర్వహించనున్నట్లు ప్రతిమ ఫౌండేషన్ నిర్వాహకుడు ప్రతీక్‌రావు తెలిపారు. శుక్రవారం మండలంలోని ఏనుగల్లులో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మూడు రోజులపాటు ఏర్పాటు చేసిన క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన టెస్టుల్లో రెండువేల పైచిలుకు టెస్టులు నిర్వహించగా 40 నుంచి 50 మందికి క్యాన్సర్ నిర్ధారణ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. వరంగల్ ప్రాంతంలో క్యాన్సర్ ఆస్పత్రిని ఏర్పాటు చేసినందుకు గర్వంగా ఉందన్నారు. త్వరలో ఏటూరునాగారం, భూపాలపల్లి, భద్రాద్రికొత్తగూడెం ప్రాంతాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులను నిర్వహించనున్నట్లు దీంతో ఆదివాసులు, గిరిజనులకు మేలు జరిగే అవకాశం ఉందన్నారు. సమావేశంలో డాక్టర్ అవినాష్, రాకేష్, గ్రామస్తులు తక్కెళ్లపల్లి నారాయణరావు, భాస్కర్ రావు, మాజీ ఏఎంసీడైరెక్టర్ యుగేందర్‌రావు, మల్లయ్య, నర్సింగం, నరేందర్, లింగమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



పర్వతగిరిలో మాట్లాడుతున్న ప్రతీక్‌రావు

## శ్మశానవాటికలోనే దహనసంస్కారాలు చేయాలి



నర్సరీ పనులను పరిశీలిస్తున్న డీపీఓ కల్పన

చెన్నారావుపేట: తప్పనిసరిగా మృతదేహాలను శ్మశానవాటికలోనే దహన సంస్కారాలు చేయాలని డీపీఓ కల్పన అన్నారు. మండలంలోని అమీనాబాద్, జల్లీ గ్రామాల్లోని నర్సరీ, వైకుంఠదామాలతో పాటు గ్రామ పంచాయతీ రికార్డులను శుక్రవారం ఆమె ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎవరు మృతి చెందిన శ్మశానవాటికలో కాకుండా వేరే ప్రదేశాల్లో దహన సంస్కారాలు చేయకుండా చూడాలన్నారు. దహన సంస్కారాల వివరాలను రికార్డులో నమోదు చేయాలన్నారు. అలాగే ఎండలు పెరుగుతున్నందున నర్సరీల్లోని మొక్కలు చనిపోకుండా నీరుపట్టాలని, షెడ్ నెట్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రైమరీబెడ్స్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. విధులపై నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తీసుకోవాలన్నారు. ఎంపీడీఓ భారతి, మండల పంచాయతీ అధికారి శ్రీధర్‌రాజ్, కార్యదర్శులు సురేష్‌రెడ్డి, మహేష్, ఉన్నారు.

## అంగడివేలం వాయిదా

రాయపర్తి : మండలకేంద్రంలో ప్రతీ గురువారం నిర్వహించే అంగడి వేలంను వాయిదా వేసినట్లు ఎంపీఓ రామ్మోహన్ తెలిపారు. శుక్రవారం స్థానిక గ్రామపంచాయతీలో అంగడివేలం వేయగా పాటలో ధనుంజయ ఒక్కడే పాల్గొనగా వాయిదా వేసినట్లు తెలిపారు. ఈనెల 15న తిరిగి వేలం వేయనున్నట్లు తెలిపారు. ఔత్సాహికులు అంగడి కాంట్రాక్ట్ దక్కించుకోవాలని కోరారు. సర్పంచ్ నర్సయ్య, అశోక్‌నాయక్, రామచంద్రయ్య పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

● డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

వర్ధన్నపేట: మహిళలు ఆర్థికంగా ఎదగడానికి తమ బ్యాంకు నుంచి రుణాలు అందిస్తామని డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని ఇల్లందలో రేణుక ఎల్లమ్మ మహిళా పొదుపు సంఘం మొదటి వార్షికోత్సవ సమావేశానికి సంఘం అధ్యక్షురాలు ప్రేమలత అధ్యక్షత వహించగా రవీందర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డీసీసీబీ శాఖల ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా అన్ని రకాల రుణాలు అన్ని వర్గాల వారికి అందజేస్తామని చెప్పారు. అందులో భాగంగా మహిళా పొదుపు సంఘాలకు తమ బ్యాంకుశాఖల ద్వారా సంఘాలకు రుణాలు అందచేసి వారు ఆర్థికంగా ఎదిగే విధంగా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, సర్పంచ్ సుంకరి సాంబయ్య, ఎంపీటీసీ శ్రీనివాస్, వర్ధన్నపేట పీఏసీఎస్ చైర్మన్ రాజేష్‌ఖన్నా, ఇల్లంద మార్కెట్ కమిటీ చైర్మన్ కమ్మగోని స్వామిరాయుడు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, ఉపాధ్యక్షురాలు పాట్ల అరుణ, కోశాధికారి కత్తి స్రవంతి, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మార్నేని రవీందర్‌రావు

# ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవాలి



విద్యార్థినులతో గోశాల పెద్దలు, ఉపాధ్యాయినీలు

వర్ధన్నపేట: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటి లక్ష్య సాధనగా ముందుకు సాగాలని తెలంగాణ గోశాల రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్, రాష్ట్ర అధ్యక్షుడు గాడిపెల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎస్టీ బాలికల గురుకుల పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత్ గోశాల ఆధ్వర్యంలో విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను అందించారు. అనంతరం విద్యార్థినులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోతు అరుణ, ఉపాధ్యాయినీలు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలి



క్రీడా సామగ్రితో హెచ్ఎం ఫ్లోరెన్స్, ఉపాధ్యాయులు

చెన్నారావుపేట: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలని హెచ్ఎం ఫ్లోరెన్స్ సూచించారు. మండలంలోని ఉప్పరపల్లి హైస్కూల్‌లో శుక్రవారం ధ్యాన్‌చంద్ స్పోర్ట్ క్లబ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు రవీందర్‌కు క్లబ్ కోసం రూ. 15 వేలు హెచ్ఎం అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజం కోసం పాఠశాల స్థాయి నుంచే క్రీడలపై ప్రాధాన్యత పెంచాలన్నారు. ఇదే పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో రాణించారని పేర్కొన్నారు. దాతలు స్పోర్ట్స్ క్లబ్‌కు సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో ధ్యాన్‌చంద్ క్లబ్ అధ్యక్షులుగా హెచ్ఎం కె.ఫ్లోరెన్స్, సెక్రటరీగా పీఈటీ రవీందర్, క్లబ్ లీడర్లుగా కీర్తిప్రసన్న, అఖిల, సిద్దార్థ, ప్రభాస్, మురళి, నిక్సన్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమారాణి, రమణారావు, శ్రీనివాస్, సంతోష్‌కుమార్, బాలాజీరావు, ఉదయ్‌కుమార్, మాధవి, మమత, తదితరులు ఉన్నారు.

# సావిత్రిబాయి పూలే ఆశయసాధనకు కృషి చేయాలి



నల్లబెల్లి : పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న నరేష్



వర్ధన్నపేట: మాణిక్యరావును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నల్లబెల్లి: చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏబీఎస్ఎఫ్ సంఘం జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ అన్నారు. మండలకేంద్రంలోని ఆదర్శవాణి పాఠశాలలో ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

దుగ్గొండి: మండలంలోని గిర్నిబావిలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయంలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. మొదట పూలే చిత్రపటానికి ప్రిన్సిపాల్ దేవేందర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పూలే విశేష సేవలందించారన్నారు. కార్యక్రమంలో ప్రభాకర్, రాజు, సుకుమార్, సోమారాణి, సురేష్, కోటి, కిరణ్, రమేష్, బషీర్, సునిత, అనిత, ప్రేమలత పాల్గొన్నారు.

వర్ధన్నపేట: విద్యార్థి దశ నుంచే మానవత విలువలు పెంపొందించుకోవాలి ఇందుకు ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని సామాజిక సేవా కార్యకర్త బంక మాణిక్యరావు అన్నారు. శుక్రవారం మండలంలోని ఉప్పరపల్లిక్రాస్ రోడ్డు వద్ద ఉన్న జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ రాజేందర్ అధ్యక్షతన విద్యార్థులకు మానవతా విలువలు, లక్ష్యం, మానవతా విలువలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం మాణిక్యరావును సన్మానించారు. వైస్ ప్రిన్సిపాల్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



స్వయంపాలనలో పాల్గొన్న విద్యార్థులు

వర్ధన్నపేట: విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో బోధన చేస్తూ తమ విధులను నిర్వహించి ఉపాధ్యాయులచే అభినందనలు అందుకున్నారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. హెచ్ఎంగా కె.మానస, డీఈఓగా సాయిచరణ్, ఎంఈఓగా ఎ చరణ్, విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ పాత్రలను పోషించారు. కార్యక్రమంలో హెచ్ఎం అడప సురేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించాలి



మాట్లాడుతున్న డీఈ సామ్యానాయక్

ఆత్మకూరు : సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించాలని ఆ శాఖ డీఈ సామ్యా నాయక్ కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఆయన తనిఖీలు నిర్వహించారు. అలాగే 215 మందిపై విద్యుత్ చౌర్యం కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ మీటర్లు లేని వ్యక్తులు దరఖాస్తు చేసుకుని పొందాలని సూచించారు. ఆయన వెంట ఏడీఈ దేవేందర్‌నాయక్, దానయ్య, గంగారెడ్డి, రాజు, జానకి రాంరెడ్డి, అశోక్ తదితరులు ఉన్నారు.

# ముగిసిన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



తిమ్మాపూర్‌లో పోచమ్మతల్లికి బోనాలు సమర్పిస్తున్న మహిళలు

సంగెం: మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో పోచమ్మతల్లి, అభయాంజనేయస్వామి, నవగ్రహ, సుబ్రమణ్యేశ్వరస్వామి దేవతల యంత్ర, విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా ముగిసింది. ఈ నెల 8న ప్రారంభం కాగా శుక్రవారం ఆలయ ప్రవేశం వాస్తు పర్యగ్నికరణ ఆలయ శుద్ధి పీఠపూజలు, గర్తన్యాసము, రత్నన్యాసము, ధాతు న్యాసము యంత్రస్థాపనలు ఉదయం 7.45 గంటలకు పోచమ్మతల్లి, 9.15గంటలకు అభయాంజనేయస్వామి, సుబ్రమణ్యేశ్వరస్వామి నవగ్రహాల విగ్రహస్థాపనలు, ప్రాణ ప్రతిష్ఠలు, దృష్టిస్థాపన అవభృదము పూర్ణాహుతి, గో దర్శనములు, తీర్థ ప్రసాద వితరణలు గ్రామ పురోహితులు కల్వకూరి ఆంజనేయశాస్త్రి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.

# ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న కొమురయ్య

సంగెం: సైఫ్ వేధింపులతో మృతి చెందిన మెడికో ప్రీతి కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చూడాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కార్యదర్శి మెట్టుపల్లి కొమురయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైఫ్‌ని ఉరితీసి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రీతి కుటుంబానికి రూ.10 లక్షలతోపాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గుండేటి బాబు, ఎంహెచ్‌డీ నాయకులు కాయిత ప్రసాద్, ఆంజనేయులు, రమేష్, శ్రవణ్‌కుమార్, క్రాంతి, యాకయ్య, శేఖర్, కుమారస్వామి పాల్గొన్నారు.

# అభివృద్ధికి అధికారులు సహకరించాలి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సీతక్క

కొత్తగూడ: ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి అధికారులు సహకరించాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క కోరారు. శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. కొత్తగూడ, గంగారం మండలాల్లో మంజూరైన పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలని కోరారు. వేసవికాలం గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చూడాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలని కోరారు. ఫారెస్ట్ అనుమతుల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పశుసంవర్థక శాఖ సబ్‌సెంటర్లు, మండల కేంద్రంలో ఆస్పత్రి భవన నిర్మాణానికి నిధులు మంజూరు కోసం రాష్ట్ర ఉన్నత అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సీతక్క శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ బానోతు విజయరూప్‌సింగ్, జెడ్పీ సీఈఓ రమాదేవి, ఎంపిడీఓ భారతి, ఎంపిటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు సమగ్రాభివృద్ధికి కృషి

● పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ఆత్మకూరు : మండల కేంద్ర సమగ్రాభివృద్ధికి కృషి చేయనున్నట్టు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో రూ.1.80 కోట్ల వ్యయంతో చేపట్టిన కాల్వ నిర్మాణ పనులను శుక్రవారం ఆయన సందర్శించారు. కాల్వ మొదటి నుంచి బ్రాహ్మణపల్లి రోడ్డు వరకు కాలినడకన ప్రయాణిస్తూ నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. కాలువలోకి డ్రైయినేజీ నీరు చేరకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా కట్టుకాలువను పట్టించుకున్న నాథుడే లేడని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావు చొరవ తీసుకుని కాలువ నిర్మాణానికి రూ.1.80 కోట్లు మంజూరు చేసి పనులు చేపట్టినట్లు తెలిపారు. మండల ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంటే ప్రజలు హర్షం వ్యక్తం చేస్తుండగా ఓర్వలేక కొందరు అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్నారని మండిపడ్డారు. విపత్కర పరిస్థితులు ఎదురైనా మండల కేంద్రాన్ని ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దనున్నట్టు తెలిపారు. కాల్వ నిర్మాణం పూర్తయితే కొత్తగా వెయ్యి ఎకరాలు సాగులోకి రావడమే కాకుండా రాయకుంట, బ్రాహ్మణపల్లి చెరువుల్లోకి నీరు చేరుతుందని చెప్పారు. కోటి రూపాయల వ్యయంతో పాత బస్టాండ్ నుంచి పోచమ్మగుడి, రజకవాడ వరకు చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం పూర్తైనట్టు తెలిపారు. త్వరలోనే మరిన్ని నిధులు మంజూరు చేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధిలో సాగుతున్నాయని చెప్పారు. ఇప్పటికే రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం గతంలోనే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేసిందని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాన్ని కొనసాగిస్తూనే గృహలక్ష్మి పథకం కింద ఒక్కో లబ్ధిదారుడికి రూ.3 లక్షల చొప్పున సాయం అందించనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ డీఈ లింగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి, ఆత్మకూరు గ్రామ కమిటీ అధ్యక్షుడు పాపని రవీందర్, నాయకులు వంగాల భగవాన్‌రెడ్డి, భాషబోయిన సాగర్, విశ్వేశ్వర్‌రెడ్డి, పైడా తదితరులు పాల్గొన్నారు.



కాలువ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

## ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

పరకాల : పరకాల పెద్ద చెరువుకు, పెద్దమ్మ తల్లి ఆలయానికి వెళ్లే బండ్లబాటను ఆక్రమించుకుంటున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పరకాల ముదిరాజ్ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డిని, మున్సిపల్ కమిషనర్ టి.శేషాంజన్‌స్వామిని శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం పరకాల కమిటీ అధ్యక్షుడు బోయిని రాజేష్ మాట్లాడారు. పట్టణ శివారులోని పెద్ద చెరువుకు, పెద్దమ్మతల్లి ఆలయానికి, వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు 30 పీట్ల రోడ్డు ఉండగా పక్కనే ఉన్న భూముల యాజమానులు ఆక్రమిస్తున్నారని తెలిపారు. సదరు రోడ్డు అభివృద్ధి కోసం ఇప్పటికే ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నిధులు మంజూరు చేశారని చెప్పారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు గొడుగు నాగరాజు, గొడుగు కుమార్, వీర్ల విజయ్, అల్లె రాజు, బొజ్జం స్వామి, సాదు పెద్దరాజు తదితరులు పాల్గొన్నారు.